అర్ధరాత్రి ముహూర్తం కా ంతే ఆ సాయంత్రమే కాబోయే జంటకి రిసెప్షన్ ఏర్పా టు చేయబడింది.

పెళ్ళికూతురు ఎంత అ కారో, ఏ అవలక్షణాలు ఉన్నాయో అని ఊహిస్తున్న ర స్టేజిపైన ప్రజ్ఞని చూసి అవాక్కయ్యాడు.

చక్కని చుక్క, అందాల ణి. పెళ్ళికూతురి మేకప్‌లో రంగురంగుల విద్యుద్దీ పాల కాంతిలో దేవలోక కన్యని తలదన్నేటంతటి సౌంద ర్యంతో మెరిసిపోతోంది.

ఇంతకీ తను పంపిన ఆ కాశరామన్న ఉత్తరం ఏమై వట్టు? పీడికింత అదృష్టజాత ం ఉంటే ఎన్ని అవాంతరాలు సృష్టించినా ఫలితమేమ ుంది? తను చెయ్యగలిగి వంతా చేసాడు. ఇక చేసేదే ముంది? రాత్రి తెల్లవార్లూ మేలుకుండి వాళ్ళ పెళ్ళి చూ డటం తప్ప! బాధగా నిట్టూర్చాడు.

రిసెప్షన్ తంతు ముగిసా క బట్టలు మార్చుకోటానికి గదిలోకి వెళ్ళబోతున్న వినయ్ తోపాటు తనూ లోపలికెళ్ళాడు రవి. కాసేపు అతనితో ఏకాంతంగా మాట్లాడుదామని.

"ఇంత సడన్‌గా ఎలా కుదిరిందిరా పెళ్ళి? రియల్లీ యు ఆర్ లక్కీ ఫెలో! నిన్ను చూస్తుంటే ఎంత ఆనందంగా ఉందో" లేని సంతోషాన్ని బలవంతంగా తెచ్చుకుని అన్నాడు రవి.

"నిజమేరా! మా ప్రేమ విషయం అప్పుడే పెద్దలెవ్వరికీ చెప్పద్దనుకున్నాం. కానీ ప్రజ్ఞా వాళ్ళ బామ్మకి సీరియస్‌గా ఉండి మనవరాలి పెళ్ళి చూడాలని పట్టుబట్టడంతో ఆమెకి పెళ్ళి ప్రయత్నాలు చేస్తుంటే మా ప్రేమ సంగతి బైట పెట్టక తప్పలేదు. మొదట మొండికేసినా తర్వాత పెద్దలే దిగివచ్చారు. పెళ్ళి పనులు కూడా హడావుడిగా ముగించాల్సి వచ్చింది. ఆ! అన్నట్టు చెప్పడం మర్చిపోయాను. పెళ్ళికి ముందు ఒక ఆకాశ రామన్న ఉత్తరం వచ్చింది చూడు" అంటూ ఒక కాగితం చేతిలో పెట్టాడు.

రవి గుండె ఆగినంత పనయ్యింది. వణుకుతున్న చేతుల్లో కాగితం మడత విప్పాడు. అది తను పంపినదే.

"ప్రజ్ఞ అంటే గిట్టని వాళ్ళ బంధువులెవరో చేసుంటారు పని. వాళ్ళకి బహుశా మాది ప్రేమ వివాహమని తెలియదు కాబోలు. ప్రజ్ఞ ఎవరితోనో సన్నిహితంగా ఉండగా చూసామని వాళ్ళు చెప్పిన ఆ తేదీ యాదృచ్ఛికంగా అది ఆమె పుట్టిన రోజే. ఆరోజు మేమిద్దరం ఆ సమయంలో ఇందిరాపార్కులో ఉన్న మాట నిజమే. ఇది నిజంగా మమ్మల్ని ఆరోజు చూసి రాసారో లేక ఈ పెళ్ళి చెడగొట్టాలని ఏదో ఒకటిగా ఆ తేదీ వేసారో తెలీదు. ఏదేమైనా ఆ ఆకాశరామన్న కనక ఎదురుపడితే ఈడ్చి పళ్ళు రాలగొట్టాలనుంది పెళ్ళి ఆపటానికి ఇలాంటి వెధవ పని చేసినందుకు. పోనీలే ఆ గొడవ. నీ సంగతి చెప్పు. ఇంకా ఎంతకాలం చిరుద్యోగిగా బాధలు పడతావు? మా మామగారి కంపెనీలో నీకు ఏదైనా మంచి ఉద్యోగం ఇప్పిస్తాను. సరేనా?"

ఇంకా ఏదేదో అంటున్న వినయ్ మాటలేవీ రవి చెవికి సోకటం లేదు. షాక్ తిన్న అతని మనసులో కృతజ్ఞత నిండి అది కన్నీటి రూపంలో ప్రతిఫలించటానికి కొంత సమయం పట్టింది.

**-వి.ఎల్.వి.భారతి (హైదరాబాద్)**

# మార్పు

పాండురంగారావుగార మా అపార్ట్‌మెంట్‌లోకి వచ్చేదాకా హైదరాబాదులోని కొన్ని వేల అపార్ట్‌మెంట్ లలో మాదీ ఒకటిగా ఉండేది. కానీ ఆ తర్వాత మా అందరి ఆలోచనా విధా లో మార్పు వచ్చింది.

పాండురంగారావుగారు సెకండ్ ఫ్లోర్ లోకి కొత్తగా దిగారు. ఆ మరు నాటిరోజు మా అపార్ట్‌మెంట్‌లోని ఇరవై కా టాల వాళ్ళని డాబామీద సమావేశపరచి క ఫామిలీని పరిచయం చేసి ఇకనుండి మా మీతో ఒకళ్ళం. మీకు ఎప్పుడు అవసరమొచ్చినా, ఏ సమయంలోనైనా మా ఇంటి తలుపు తట్టడానికి సంకోచి చకండి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబా ల్లో అందరూ కలిసిమెలిసి ఉండేవాళ్ళు. కష్టమొచ్చినా సుఖమొచ్చినా ఒకరికొకర తోడుండే వాళ్ళు. తర్వాతర్వాత కా మారింది. పిల్లలు ఉద్యోగాల కోసం రెక్కలొచ్చిన పక్షుల్లా తలో దిక్కుకి ఎగ డుతున్నారు. భార్యాభర్తలిద్దరూ పనిచేస్తే తప్ప జరుగుబాటు కాని కాలం. క్షణం తీరికలేని జీవన విధానం. ఏ ఇంట్లో ఏ చిన్న కష్టమొచ్చినా పరామర్శించే దిక్కుండదు. ఇన్నాళ్ళు ఇలా మన చుట్టూ మనం గిరిగీస కుని బతుకుదాం. ఇలా ఉండి మాత్రం ఏం సా ధిస్తాం? అందుకే కులాలు, మతాలు, భాషలు, భావా లు వేరైనా ఈ అపార్ట్‌మెంట్ లోని మనమందరం సహ జీవనం చేద్దాం. ఐకమత్యంగా ఒకరి కష్టసుఖాల్లో మరొకర భాగం పంచుకుందాం!" అన్నారు. బదులుగా మేమ చప్పట్లు కొట్టాం.

'ఆ సౌహార్ద్రం చాలా ఉంది. వేసవికి వచ్చేసరి చప్పబడిపోతుంది' అనుకుంటూ ఇంటికి వచ్చే రాము. కానీ నా ఆలోచన తప్పని త్వరలోనే తెలిసొచ్చింది. మా బాబు సైకిలు నేర్చుకుంటూ క్రిందపడి కాళ్ళు విర



గొట్టుకుంటే, హాస్పిటల్లో ఉన్నంతకాలం పాండురంగారావుగారు మాతో ఉన్నారు. వాళ్ళావిడ వంట చేసి పట్టుకొచ్చేది. వాళ్ళిద్దరినీ చూస్తేమా అమ్మానాన్నలు గుర్తొచ్చేవారు. అపార్ట్‌మెంట్‌లోని మిగతావాళ్ళు కూడా రోజూ రావడం, మాకు ధైర్యం చెప్పడం..తోచిన సహాయం చేయటం చూస్తుంటే అందరిలో పాండురంగారావుగారు ఎంతమార్పు తీసుకొచ్చారో అర్థమయింది. ఒకప్పుడు మా బాబుకి తీవ్రమైన జ్వరమొచ్చి హాస్పిటల్లో అడ్మిట్ అయితే నేనూ మా ఆవిడా రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపాం. సహాయం చేసే వాళ్ళు లేక అల్లాడిపోయాం. బాబుని డిస్చార్జ్ చేసి ఇంటికి తీసుకొచ్చాక తలుపు తీసి వున్న ఇళ్ళని చూసేసరికి కడుపుమండిపోయింది. కనీసం పలకరించడానికి రాని వాళ్ళ కుసంస్కారానికి మనసు కుతకుతలాడిపోయింది. కానీ అంతలోనే మామూలయిపోయాం. ఎందుకంటే నిన్నటి దాకా మేమూ అంతేగా.

ఈసారి బాబుని డిస్చార్జ్ చేశాక అపార్ట్‌మెంట్‌కి తీసుకొచ్చేసరికి అందరూ పెద్ద పార్టీ అరేంజ్ చేశారు. వాళ్ళ ఆప్యాయతకీ, అభిమానానికి ఆనంద బాష్పాలతో నా కళ్ళు మసకబారాయి. మా ఒక్కరికే కాదు అపార్ట్‌మెంట్‌లోని అందరికీ పాండురంగారావుగారు ఆత్మబంధువైపోయారు. మనిషికీ మనిషికీ మధ్య వున్న తెరలు తొలగించారు.

ఎవరికన్నా రక్తం అవసరమయితే బ్లడ్ బ్యాంక్‌కి కాకుండా మా అపార్ట్‌మెంట్‌కే ఫోన్ చేస్తారు. మా అపార్ట్‌మెంట్‌లో అనాథ పిల్లలు ఉండరు. ముసలివాళ్ళు నిరాదరణకి గురికారు. ఇప్పుడు మా అపార్ట్‌మెంట్‌లోని ప్రతి ఇంట్లో పాండురంగారావుగారు కనిపిస్తారు. మీలో కూడా.

**-ప్రతాప వెంకట సుబ్బారాయుడు (సికింద్రాబాద్)**